# ఒక పుట్టిన రోజు

❋

రచన: శ్రీమతి మాణిక్యం



ర చ యి త్రి

బాబిగాడి 'బర్త్‌డే' అనేసరికి ఆయనకు ఎక్కడ లేని ఉత్సాహం వచ్చేస్తుంది. మహా హడావిడి పడిపోతారు.

ఆ రోజంతా కాన్వెంటు ఎగ్గొట్టి తండ్రి ప్రక్కన చేరి, బాగా గారం చేస్తాడు బాబి.

"అమ్మగారూ! ఇంకేమైనా తెమ్మంటారా?" వినయంగా అడిగాడు చంద్రం.

"ఇంకేం వద్దు గాని, సాయంత్రం మీ ఆవిడను తీసుకొని పార్టీకి రావడం మర్చిపోకు." అంది సుమిత్ర.

"అలాగే నండీ!" అంటూ వెళ్ళిపోయాడు చంద్రం.

పాపం చంద్రం బి. ఎ. వరకు చదువుకున్నాడు. ఉద్యోగం లేదు. ఆ వూర్లో శ్రీవారు పేరుమోసిన లాయరు కావడం వలన ప్రస్తుతానికి గుమస్తాగా వుండమన్నారు. చంద్రం చాలా మంచివాడు. తల్లి-తండ్రీ, చదువుకుంటున్న తమ్ముడు, పెళ్ళికి ఎదిగిన చెల్లెలు వున్నారు. వీళ్ళందరికీ చంద్రం సంపాదనే ఆధారం. చాలా ఆత్మాభిమానం గల మనిషి. అతని మనసెరిగి తనే అప్పుడప్పుడూ డబ్బు యిస్తూ వుంటుంది. తిరిగి ఎంత వారించినా జీతంలో కట్ చెయ్యించేస్తాడు చంద్రం.

ఆలోచనలను చెదర గొడుతూ, "మమ్మీ, చాక్‌లెట్ కావాలి!" అన్నాడు బాబి.

బాబికి చాక్‌లెట్ యిచ్చి, తిరిగి ఆలోచనల్లో పడింది సుమిత్ర.

పుట్టిన రోజు అనగానే తనకు ఓ స్నేహితురాలు గుర్తొస్తుంది. తను టెన్త్ క్లాస్ చదువుతున్న రోజులవి. తండ్రి నాగయ్య ఆమె తండ్రి దగ్గర కాంపౌండరు. తమది మధ్యతరగతి కుటుంబం. డాక్టరుగారి ముద్దుల కూతురు సౌందర్య ఒక్కొక్క క్లాసు రెండేళ్ళు చదువుతూ వచ్చి యిప్పుడు తన క్లాస్‌మేట్ అయ్యింది. తన తండ్రి డాక్టరు అన్న గర్వం ఆమె ప్రతి పనిలోనూ, మాటలోనూ తొణికిసలాడేది. సౌందర్య అంటే తన కెంతో యిష్టం. పేరుకు తగినట్లే మిసమిస లాడే అందం ఆమెది... సౌందర్య తన నెప్పుడూ పలకరించక పోయినా కూడా తిరిగేది సుమిత్ర.

నిజానికి క్లాసులో పిల్లలంతా సుమిత్ర స్నేహం కోసం చూసేవారు. కారణం - ఆమె క్లాసులో ఫస్టు గనుక.

"రేపు నా 'బర్త్ డే'. మీరంతా తప్పక రావాలి!" క్లాసులో పిల్లలందర్నీ పిల్చింది సౌందర్య.

"అలాగే." అన్నారంతా.

తన ప్రక్కనుంచే నిర్లక్ష్యంగా చూసి వెళ్ళిపోయింది సౌందర్య.

ఆమె తనను ఎంత నిర్లక్ష్యంగా చూసినా, ఎందుకో ఆమె అంటే తనకు చాలా యిష్టం. నవ్వినప్పుడు సొట్టలు పడ్డ బుగ్గలు, నాజూకుగా ఖరీదైన బట్టల్లో పుత్తడిబొమ్మలా మెరిసిపోయే సౌందర్య అంటే అందరికీ ఈర్ష్యే.

స్కూలు వదలగానే ఇంటికి వెళ్ళి మనకున్న మూడు జతల్లో కాస్త మంచిదనిపించే జత ఒకటి ఉతికి ఆరేసింది సుమిత్ర.

'ఇంతకూ ప్రెజెంటేషనేమిటి తీసుకెళ్లాలి?' అని ఆలోచించింది.

ఏ కాస్తో బ్యాంకులో ఉన్న డబ్బుతో అక్కయ్య పెళ్ళి చేసి, అప్పులతో మిగిలిపోయి, చాలీ చాలని జీతంతో గడుపుకొస్తున్న తన వాళ్ళు—

స్నేహితురాలికి ప్రెజెంటేషనంటే తిడతారని తెలుసు. అదీ తండ్రి పనిచేసే ఆసుపత్రిలో సౌందర్య తండ్రి పెద్ద డాక్టరు. ఏమీ యివ్వకుండా ఎలా వెళ్ళడం? అందరూ ఏదో ఒకటి తీసుకెళతారు. తను ఉత్త చేతుల్తో వెళితే బాగుండదు. చటుక్కున ఆమె కళ్ళు మెరిశాయి. ఒక్క ఉదుటున లేచి పాత ట్రంకుపెట్టెను చేరుకొని బట్టలన్నీ పైకి తీసింది.

క్రిందటిసారి అక్కయ్య వచ్చినప్పుడు తన కోసం ఓ మంచి రుమాలు ఒకటి తెచ్చింది. అది తనకెంతో నచ్చింది. ఎందరో స్నేహితులు అడిగినా యివ్వకుండా జాగ్రత్తగా తన పెట్టెలో దాచుకొంది. ఇప్పుడు అది తప్ప మరో మార్గం కన్పించలేదు సుమిత్రకు. దానిమీద ఏదైనా కుడితే బాగుండుననుకుంది. 'హేపీ బర్త్ డే టు యూ!' అని అందంగా చెక్కి ఆ రాత్రంతా నిద్ర మానుకుని కుట్టింది. అమ్మ, నాన్న తనను నిద్ర పొమ్మని ఎన్నిసార్లు హెచ్చరించినా లక్ష్యపెట్టలేదు తను. అందమైన రంగులతో కుట్టడం పూర్తిచేసి తృప్తిగా నిట్టూర్చి లేచింది సుమిత్ర.

అప్పటికి గడియారం మూడు గంటలు కొట్టింది.

ఆ రాత్రంతా కలత నిద్రలోనే గడిపింది సుమిత్ర. ఫ్రెండ్సు తెచ్చిన పెద్ద-పెద్ద ప్రెజెంటేషన్ల కంటే తన రుమాలే సౌందర్యకు నచ్చిందని తనను మెచ్చుకున్నట్లు ఊహించుకొని మురిసి పోయింది సుమిత్ర.

* * *


"రండి....మీ కోసమే ఎదురు చూస్తున్నాను." అంది ఆహ్వానంగా సౌందర్య ఫ్రెండ్సును చూపి.


జి. ఐ.

IS - 325

* ఎలెక్ట్రిక్ మోటారులు
* పంపు సెట్లు
* మోనో బ్లాకులు

మేము స్క్రీన్ ప్రొటెక్టెడ్ టైప్ స్క్విరల్ కేజ్ ఇండక్షన్ మోటారులను 2, 3, 5, 7, 5 & 10 H.P. లలో 400/440 వోల్టులలో 50 సైకిల్స్ ఎ. సి. సప్లైకు తగినట్టుగా తయారుచేయుచున్నాము.



: వివరములకు :

Phone : Office: 31387 Resi : 33268

**Gopalakrishna Industries**

163, PATEL ROAD : : COIMBATORE – 641 009.

అందరూ తాము తెచ్చిన బహుమానాలు ఆమె కందించారు. తనూ ఓ చిన్న అట్టపెట్టెలో రుమాలు పెట్టి ఆమె కిచ్చింది.

కావాలనే నిర్లక్ష్యంగా అందుకొంది సౌందర్య. అది జారి క్రింద పడింది.

"లక్ష్మీ!" పని పిల్లను కేకేసింది.

"ఏమిటమ్మాయి గారూ!" అంటూ వచ్చింది లక్ష్మి.

"అదేమిటో తియ్యి!" అంది.

"రుమాలమ్మా....సానా బాగుంది!" దాని కళ్ళు మిల-మిలా మెరిశాయి.

"నీకు నచ్చిందేమిటే - అయితే తీసుకో. అయినా వాళ్ళ నాన్న మా డాడీ దగ్గర కాంపౌండరు. రుమాళ్ళు, రిబ్బన్లు తప్ప ఏముంటుందిలే పాపం. అయినా తన నెవరు పిలిచారో .... ఏదో గొప్పవారింట్లో పార్టీ రుచి ఎలా ఉంటుందో అని వచ్చివుంటుంది గానీ, అది తీసుకొని నువ్వెళ్ళి పని చూసుకో!" అంది.

తనకు పట్టరాని దుఃఖమూ, చేతకాని కోపమూ ముంచుకొచ్చాయి.

"అది విలువలేని ప్రెజెంటేషనని ఎంత తేలిగ్గా తీసి పారేశావు! దాని వెనకవున్న నా మనసూ, శ్రమా నువ్వు అర్థం చేసుకోలేక పోయావు నేను వచ్చింది. నీవిచ్చే గొప్ప పార్టీ కోసం కాదు సౌందర్యా....నీ మీద మమకారంతో! నీ అందమైన సౌందర్యం వెనుక ఇంతటి వికృతమైన రూపం వుంటుందని ఊహించలేదు నేను. నీ తండ్రి గొప్పతనం అడ్డు పెట్టుకొని మాట్లాడకు. నీకు అందం తప్ప, ఏం అర్హత వుంది. నాలా ఫస్టుమార్కులు తెచ్చుకోగలవా? డబ్బును ఎరగా చూపి, అందరినీ నీ చుట్టూ తిప్పించుకో చూసిన ఎరవి నువ్వు. నీకు అహంకారం తప్ప, ఆదరణా, అభిమానం తెలియవు. స్నేహం విలువ తెలియని మూర్ఖురాలివి నువ్వు." అంటూ ఆవేశంతో బిగ్గరగా అరవాలనుకుంది సుమిత్ర. కాని గొంతు పెగిలి ఒక్క మాటా బయటకు రాలేదు. తన కళ్ళ నిండా నీళ్ళు వూరాయి. అవమాన భారంతో మౌనంగా బయటకు నడచింది సుమిత్ర.

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు ఆధారపడునవి

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర

గర్భపోషణకు సుఖ ప్రసవమునకు
గర్భరక్షక

వేవిళ్ళకు, మలబద్ధకమునకు
మాదీఫలరసాయనం

ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి
సౌభాగ్యశొంఠి

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు-600 014.

ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)
విజయవాడ - సికిందరాబాద్.

ఆ తర్వాత సుమిత్ర ఫస్ట్‌క్లాసులో పాసయ్యింది.... సౌందర్య పరీక్ష తప్పింది.

అనుకోకుండా నాగయ్య చిన్ననాటి స్నేహితుడు కలవడం, అతనికి సుమిత్ర నచ్చడం, కట్నం లేకుండా - పట్నంలో లాయర్ ప్రాక్టీసు పెట్టిన కొడుక్కిచ్చి పెళ్ళి జరిపెయ్యడం చకచకా జరిగిపోయాయి. ఇప్పుడు తన క్రింద పనిచేసే వాళ్ళు చాలా మంది వున్నారు.

"ఏమిటీ....శ్రీమతిగారు ! జరగబోయే కార్యక్రమాలు మరిచిపోయి, ఆలోచనల్లో మునిగిపోయారు. అటు చూడు, గెస్ట్సు వస్తున్నారు !" తొందర చేశారు శ్రీవారు.

"నమస్కారమండీ !" గిరుక్కున వెనక్కు తిరిగింది సుమిత్ర. ఆశ్చర్యంతో అలాగే చూస్తూ వుండిపోయింది.

చంద్రం నిల్చుని వున్నాడు. అతని ప్రక్కనవున్న ఆవిడను పరిచయం చేస్తూ—

"మా ఆవిడండీ !" అన్నాడు.

"ఓ....ఐ సీ....ఇలా వచ్చి కూర్చోండి. చంద్రం, నువ్వు లోపలికి వెళ్ళి, మనవాళ్ళ కేమి కావాలో చూడు !" అంది సుమిత్ర.

అప్పటివరకు సుమిత్రను మార్చి-మార్చి చూస్తున్న చంద్రం భార్య తడబడుతూ లేచి నిల్చుని—

"నువ్వు....నువ్వు...." అంటూ ఆగి పోయింది.

"అవును-నేనే సుమిత్రను !" అంది. తలవొంచుకొని అలాగే నిల్చుండి పోయిన ఆమె ముఖంలో భావాలు చదవాలని ప్రయత్నించిన సుమిత్రకు సాధ్య పడలేదు.

"నిల్చునే ఉండి పోయావు....కూర్చో సౌందర్యా !" ఆప్యాయంగా ఆమెను చేయి పట్టుకొని కూర్చోపెట్టింది ఆమెను సుమిత్ర.

అటుగా వెళుతున్న భర్తను పిలిచి పరిచయం చేసింది.

"ఏమండీ, మన చంద్రం భార్య ఎవరనుకున్నారు ? నా స్నేహితురాలు సౌందర్య" అంటూ-

సౌందర్య లేచి నిల్చుని, "నమస్కారమండీ !...." అంది.

ఆమె గొంతులో మునుపటి గర్వం, అహంకారం ఇప్పుడు లేవు. జరిగిన దానికి సిగ్గు, పశ్చాత్తాపం గుర్తించింది సుమిత్ర.

ఆమె విషయాల నడిగి తెలుసుకుంది సుమిత్ర.

చిన్నప్పుడే తల్లి పోయింది సౌందర్యకు. తండ్రి అల్లారు ముద్దుగా పెంచాడు. అతనికి అదివరకే గుండెజబ్బు వుండేది. కాని కూతురి దగ్గర ఎన్నడూ అనేవాడు కాదు. అతనికి ఆరోగ్యం చేకూరేందుకు అనేకమైన ఆసుపత్రులు తిరిగారు. అందుకుగాను అప్పులు కూడా చేశారు. అప్పట్లో ఇవేవీ సౌందర్యకు తెలియవు. ఎంత ఖర్చు చేసినా చివరకు ఆయన దక్కలేదు. ఇల్లు వేలం వేస్తుండగా తెలిసింది తన స్థితి. అప్పట్లో తను తిరస్కరించిన బావ తనను చేసుకుంటానని ఆదుకున్నాడు. అతనికి డబ్బు లేకున్నా, మంచి మనసుంది. అదే యిప్పుడామెకు కొండంత ధనం.

అంతా విన్న సుమిత్ర నిట్టూర్చి లేచింది, పార్టీ ఏర్పాట్లు చూసేందుకు. పార్టీ ముగిసేసరికి చాలా పొద్దు పోయింది. అక్కడే భోజనం చేసి వెళ్ళమని బలవంతం చేసింది సుమిత్ర. తర్వాత బొట్టు పెట్టి, చీరా-జాకెట్ యిచ్చింది.

తను చేసిన దానికి ప్రతీకారం ఏ సమయంలోనైనా జరుగవచ్చు !' అని ఎదురుచూసే సౌందర్యకు ఆమె చర్యలను చూసి నోట మాట రాలేదు.

కృతజ్ఞతగా ఆమె కళ్ళలోకి చూసిన సౌందర్య కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.

అది గమనించిన సుమిత్ర—

"ఏయ్, పిచ్చీ ...ఏమిటది ? నువ్వు నాకు అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ ఒక్కటే. నువ్వంటే నాకెప్పుడూ యిష్టమే !" అంటూ మునివ్రేళ్ళతో ఆమె కన్నీళ్ళు తుడిచింది సుమిత్ర.

"సుమిత్రా ! నన్ను క్షమించు. స్నేహం యింత విలువైనదని, మధురమైనదని, క్షమించ దగ్గదని తెలుసుకోలేకపోయాను. నువ్వు నా స్నేహానికే ప్రతి రూపానివి.... డబ్బుతో కొనలేనిది స్నేహమని తెలుసుకున్నాను." ఆత్రంగా అంది సౌందర్య.

"మనలో మనకు క్షమాపణ లెందుకులే ! అప్పుడప్పుడు వస్తూవుండు. నేనూ వీలున్నప్పుడు వస్తుంటాను." అంది తియ్యగా నవ్వుతూ.

"అలాగే." అంటూ తల వూపి గేటు గేటు దాటుతున్న వారిని చూస్తూ, తేలిగ్గా నిట్టూర్చి, లోపలకు నడచింది సుమిత్ర.